# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈజీఎస్టిని తగ్గించారు



వాహనాల ధరలు తగ్గడం వల్ల సామాన్య ప్రజలు కూడా కొత్త వాహనాలను కొనుగోలు చేసే అవకాశం ఉంది

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

5లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 28, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com



- జంట జలాశయాల గేట్లు ఎత్తిన అధికారులు
- ఉధృతంగా ప్రవహిస్తున్న దిగువ ప్రాంతంలోని మూసి రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్, నార్సింగి వద్ద ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు మూసివేత
- హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 2.970 టీఎంసీలు, ప్రస్తుత నీటిమట్టం 2,687 టీఎంసీలు హిమాయత్ సాగర్ జలాశయం 11 గేట్లు 6 అడుగుల మేర ఎత్తి నీరు విడుదల చేసిన జలమండలి అధికారులు
- ఇన్ఫ్లో 15,500 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 20,872 క్యూసెక్కులు

## హిమాయత్‌నగర్ గండిపేట జలాశాయాలకు

# భారీ వరద



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ (గండిపేట) కు వరద నీరు వస్తోంది. దీంతో శనివారం హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 11 గేట్లను జలమండలి అధికారులు ఎత్తారు. రిజర్వాయర్ 11 గేట్లను 6 ఫీటు మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ కు 16,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా.. 29,872 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. మరోవైపు ఉస్మాన్ సాగర్ (గండిపేట్) రిజర్వాయర్ కు 12,100 క్యూసెక్కుల వదర నీరు వస్తోంది. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.648 టీఎంసీలు. పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1788.90 అడుగులు ఉంది. దీంతో గండిపేట జలాశయాన్ని నుండి 15 గేట్లను 9 ఫీట్ల మేర ఎత్తి 12,600 క్యూసెట్ల నీటిని దిగువకు విడుదల చేశారు. జలాశయాల నుండి పెద్ద ఎత్తున నీటిని విడుదల చేయడంతో దిగువ మూసి పరివాహ ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి రెవెన్యూ అధికారులు సూచించారు. జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినందుహిమాయత్ సాగర్ జలాశయం నుండి విడుదల చేసిన వరదంతా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పై చేరడంతో రాజేంద్రనగర్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

వివరాలు 2లో..

## జిహెచ్ఎంసి పరిధిలో పేదలకు త్వరలో తీపికబురు

- అపార్ట్‌మెంట్ తరహాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

- నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- మైలార్దేవుపల్లి డివిజన్‌లో 54 లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ లో 54 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు 3 లో..



# హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలకు భారీ వరద

జంట జలాశయాల గేట్లు ఎత్తిన అధికారులు
ఉధృతంగా ప్రవహిస్తున్న దిగువ ప్రాంతంలోని మూసి
రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్, నార్సింగి వద్ద ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు మూసివేత
హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 2.970 టీఎంసీలు, ప్రస్తుత నీటిమట్టం 2,687 టీఎంసీలు
హిమాయత్ సాగర్ జలాశయం 11గేట్లు 6అడుగుల మేర ఎత్తి నీరు విడుదల చేసిన జలమండలి అధికారులు
ఇన్ఫ్లో 15,500 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 20,872 క్యూసెక్కులు
గండిపేట జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 3.900 టీఎంసీలు, ప్రస్తుత నీటిమట్టం 3,636
గండిపేట జలాశయం నుండి 15గేట్లు 9 పీట్ల మేర ఎత్తి నీటిని దిగువ విడుదల చేసిన జలమండలి అధికారులుగండిపేట జలాశయానికి ఇన్ఫ్లో 12,100 క్యూసెక్కులు,ఔట్ ఫ్లో 12,600 క్యూసెక్కులులి
అధికారులు, ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి – జలమండలి,రెవెన్యూ అధికారులు






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ (గండిపేట) కు వరద నీరు వస్తోంది. దీంతో శనివారం హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 11 గేట్లను జలమండలి అధికారులు ఎత్తారు. రిజర్వాయర్ 11 గేట్లను 6 ఫీటు మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ కు 16,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా.. 29,872 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. మరోవైపు ఉస్మాన్ సాగర్ (గండిపేట్) రిజర్వాయర్ కు 12,100 క్యూసెక్కుల వదర నీరు వస్తోంది. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.648 టీఎంసీలు. పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1788.90 అడుగులు ఉంది. దీంతో గండిపేట జలాశయాన్ని నుండి 15 గేట్లను 9 ఫీట్ల మేర ఎత్తి 12,600 క్యూసెట్ల నీటిని దిగువకు విడుదల చేశారు. జలాశయాల నుండి పెద్ద ఎత్తున నీటిని విడుదల చేయడంతో దిగువ మూసి పరివాహ ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి రెవెన్యూ అధికారులు సూచించారు. జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినందుహిమాయత్ సాగర్ జలాశయం నుండి విడుదల చేసిన వరదంతా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పై చేరడంతో రాజేంద్రనగర్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అప్రమత్తమైన పోలీసులు ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు ఇరువైపులా పోలీసులు బార్కెట్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిషేధించారు. మరోవైపు గండిపేట జలాశయం నుండి నీరు విడుదల చేయడంతో వరద నీరంతా నార్సింగి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు పైకి చేరే అవకాశం ఉన్నందున సర్వీస్ రోడ్లు పోలీసులు మూసివేశారు వాహనదారులు ప్రత్యంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భారీ ఎత్తున గేట్లు ఎత్తడంతో వరద నీరు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు దీంతో మంచిగా ఉపాంతంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు బండగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీనికి వరద నీరు చేరింది. అధికారులు అప్రమత్తమే ముంపు ప్రాంతంలో ప్రజలందరినీ సురక్ష ప్రాంతాలకు తరలించారు.

# కిస్మత్ పూర్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి

**కిస్మత్పూర్ లో నీట మునిగిన ఆంజనేయస్వామి దేవాలయం**
**పలు కాలనీల లోకి చేరిన వరద నీరు**
**మూసి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** మూసి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిగా నిండిపోయింది. సంబంధించిన 11 టికెట్లను 6 ఫీట్ల మేర పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. శనివారం ఉదయం 20,872 క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు విడుదల చేశారు. దీంతో దిగువ ఉన్న బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్, సాయిరాం నగర్, హైదర్ ఎంక్లేవ్,కార్వీ హెూం తోపాటు పలు కాలనీలకు వరద చేరడంతో అధికారులు అప్రమత్తంగా కాలనీలోని ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్వయంగా బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించి, ముంపు ఉన్న ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరద నీరు పెద్ద ఎత్తున మూసి ఎన్నది లోకి చేరి ప్రవహిస్తుండగా కిస్మత్పూర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. మూసి పరివాహ ప్రాంతాల్లో ఉన్న ప్రజలంతాను బిక్కుబిక్కుమటూ కాలం వెళ్ళదిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వరద వచ్చే కాలనీలో ప్రజలు అధికారుల సూచనలు పాటించి పునరావాస కేంద్రాలకు లేదా దగ్గర్లో ఉన్నవారి బంధువుల ఇంటికి వెళ్లాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు.





## కంటోన్మెంట్ బోర్డు బకాయిలు చెల్లించండి



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కు చెల్లించాల్సిన రైల్వే శాఖ బకాయిలు చెల్లించాలని మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను ఎంపి,కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద తో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. బోర్డుకు రైల్వేశాఖ నుండి రావాల్సిన సర్వీస్ ఛార్జీలు సుమారు 20కోట్ల బకాయిలు ఉన్నాయని,ఆ బకాయిలు కంటోన్మెంట్ బోర్డుకు చెల్లించాలని రైల్వే జిఎం కు సూచించారు. అదేవిదంగా కంటోన్మెంట్ లోని బొల్లారం రైల్వే స్టేషన్ లో ఈ ప్రాంత ప్రజలు,విద్యార్థులు,అధికారులు,వ్యాపారస్తుల సౌకర్యార్థం పలు ఎక్స్ ప్రెస్ రైల్లు నిలపాలని జిఎం ను కోరారు. సానుకూలంగా స్పందించినరైల్వే జిఎం కంటోన్మెంట్ బోర్డు,రైల్వే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## దుర్గామాత పూజల్లో ఉప ముఖ్యమంత్రి సతీమణి..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**ఓల్డ్ బోయినపల్లిలోని హస్మత్ పేట చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న దుర్గామాత మండపంలో అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని దర్శించుకుని శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత 32సంవత్సరాలుగా ఆయన దుర్గామాతను ప్రతిష్టిస్తు ఈ ప్రాంతంలో నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తు అమ్మవారిని పూజిస్తు ండడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో విశిష్టత కలిగిస్తుందని అన్నారు. దుర్గ మాత ప్రతిష్టా పనే కాకుండా నవరాత్రులలో ప్రతిరోజు క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస త్తుండడం,అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీ యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండుగుల అమూల్య,మల్లికార్జున యాదవ్,భరత్,సందీప్,కనకరాజు, ముస్తఫా,ఆనంద్,వెంకటేష్,రమణ పాల్గొన్నారు

## ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లోని దుర్గా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు వంగ జగన్నాథ్ రెడ్డి భూ రామ్ వెంకటేష్ సుబ్బరు సందీప్ కుమార్ రవి ప్రశాంత్ చారి సల్వాడి సతీష్ బిళ్ళ కంటి శ్రీనివాస్ గుప్తా రామకృష్ణ చారి ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు పూజా కార్యక్రమంలో బత్తుల హేమలత శ్రీనివాస్ రెడ్డి గారు దంపతులు పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష సురేష్ గుప్తా యాదవ్ కృష్ణారెడ్డి మొదలగు భక్తులు మరియు మహిళా మహిళా భక్తులు వంగ మాధవి బూరం అలివేలు బత్తుల హేమలత మద్ది సురేఖ కవిత అక్క బి అనిత రెడ్డి చైతన్య రెడ్డి రజిని రెడ్డి వసుంధర రెడ్డి మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు

## ఘట్కేసర్ లో నేడు మెడికవర్ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం

**ఘట్కేసర్, 27 సెప్టెంబర్, (ప్రజా జ్యోతి)** ఘట్కేసర్ గురుకుల్ గ్రౌండ్ లో శ్రీ భవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వారు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ టెస్టులు, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్, డెంటల్ మరియు ఐ చెక్-అప్ సేవలను ఉచితంగా అందిస్తారు. కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉత్సవ సమితి నిర్వాహకులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, కొమ్మిడి శివప్రదీప్ రెడ్డిలు తెలిపారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండగ ప్రతిక

### పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్డాస్ జానయ్య



**రాజేంద్రనగర్ లోని పిజెటిఎయులో ఘనంగా బతకమ్మ సంబరాలు**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. పరిపాలన భవనం ఆవరణలో తొలుత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జానయ్య దంపతులు గౌరమ్మకి పూజలు నిర్వహించారు. బతుకమ్మ మన సంస్కృతికి ప్రతీక అని ఆయనన్నారు. తర్వాత మహిళా అధికారులు, ఉద్యోగులు ఆడుతూ పాడుతూ బతుకమ్మ సంబరాలు చేశారు. కోలాటం ఆడారు. బతుకమ్మ చుట్టు బొడ్డెమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీశైలం భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి కృపాకటాక్షములు ప్రజలందరిపై ఉండాలి

### తండ్రి పేరుతో ఆలయానికి వసతి గృహం కట్టించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబ ఆలయంలో తన తండ్రి కీర్తిశేషులు మాధవరం శివయ్య, నారాయణరావు పేరు మీద కట్టించిన నూతన వసతి గృహాన్ని శనివారం శుభముహూర్తాన కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూకట్ పల్లి నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షములతో ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరిస్తున్నారని తనవంతుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా తండ్రి పేరుమీద ఈ వసతి గృహం కట్టించి దేవస్థానానికి అందించడం జరిగిందని తెలిపారు. ఆ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.



# కాలనీలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తాం

### -ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** హస్తినపురం డివిజన్ పరిధిలోని ఖాద్రి కాలనీ నందు ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ గారిచే కలిసి పలు సమస్యల మీద పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దానిలో భాగంగా గతంలో మీరు మంజూరు చేసిన మంచినీటి సదుపాయం,స్ట్రీట్ లైట్స్ మరవలేము అని అన్నారు. ప్రస్తుతం మా యొక్క కాలనీ నందు అంతర్గత రోడ్లు ఉన్నాయని అందులో కొన్ని రోడ్లలో మాత్రమే డ్రైన్స్ సదుపాయాలు ఉన్నాయని కావున మిగిలిన రోడ్ల నందు నూతన డ్రైన్స్ వ్యవస్థ ఎర్పాటు చేయాలని కోరారు. అలాగే కొన్ని గల్లీలలో డ్రైన్స్ నిర్మాణం పూర్తి అయింది అని నూతన సీ.సీ. రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ నూతన డ్రైన్స్ గురించి అధికారులచే మాట్లాడి పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నూతన రోడ్లు వేస్తామని తెలిపారు. గతంలో మేము చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ ఎవరు ఏమి అభివృద్ధి చేయలేదని



అన్నారు. తప్పకుండా ఇట్టి పనులు మేమే చేస్తామని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు సత్యంచారి,నాగిరెడ్డి, భిక్షపతి చారి,కాలనీ అధ్యక్షులు జామిర్ భాయ్,మహమ్మద్ కుద్రి,సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

### -నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### -మైలార్దేవుపల్లి డివిజన్‌లో 54 లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ లో 54 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మున్సిపాలిటీకి నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పిస్తుంది అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళుతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కోట్లాది రూపాలు తీసుకువచ్చే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పైప్ లైన్ నిర్మాణంతో బద్వేల్ రైల్వే స్టేషన్ తో పాటు పలు కాలనీల ప్రజల ఇబ్బందులు తొలిగిపోతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ అండతో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనుల నీటిని అంచలంచలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా పద్మశాలీలను సంఘటితం చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకే దక్కుతుంది

### తెలంగాణ సాధన కోసం తన జీవితాంతం పోరాడిన మహానుభావుడు కొండా లక్ష్మణ్

### ప్రజల పక్షపాతిగా నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

### పిఎస్సి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ లో కొండా లక్ష్మణ్ బాపూజీ110 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కోసం, తెలంగాణ సాధన కోసం, తన జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించే గొప్ప నేత అని, ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడుగా పలుపార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మతో సహా పలువురికి న్యాయవాదిగా సేవలందించి వారి తరఫున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం, తన జీవితకాలం కృషి చేసారని తెలిపారు. బహుజన నేతగా దేశవ్యాప్తంగా పద్మశాలీలను సంఘటితం చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకే దక్కిందని తెలియచేసారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేసారని, తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి, మలి దశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి వున్నదని, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర ఉద్యానవన విశ్వ విద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకున్నామన్నారు. చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో అవార్డులను అందజేస్తూ, చేనేత కార్మికులైన పద్మశాలీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, మహమ్మద్, కరీం, బిక్షమయ్యా, ఆంజనేయులు, ప్రకాష్, శివశంకర్, వంగరి విష్ణు, రాములు, వెంకటేశ్వర్లు, నవీన్, నర్సింగరావు, వెంకటనర్సిహ్మా, మోహన్, శ్రీనివాస్, నోముల ఆంజనేయులు, దయానంద్, వేలు తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి పరిధిలో పేదలకు త్వరలో తీపికబురు

**- అపార్ట్‌మెంట్ తరహాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.**

**- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**








**సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద త్వరలో ఇండ్ల మంజూరు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు అపార్ట్‌మెంట్ తరహాలో ఇండ్లు అందించేలా తీయటి కబురు త్వరలో చెబుతామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు .జిహెచ్ఎంసి పరిధిలోని కంటోన్మెంట్ నియోజకవర్గంలోగల రసూల్ పురలో 344డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సహచర మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంపి లు ఈటల రాజేందర్,అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే గణేష్ తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతు పట్టణ ప్రాంతాల్లో 30నుంచి 70గజాలున్నాసరే స్థానికంగా నివసించే వారికి అపార్ట్‌మెంట్ తరహాలో ఇండ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందిసున్నామని వెల్లడించారు.గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల సమయంలో తాను ఈ ప్రాంతంలో మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేసి ఇస్తానని మాట ఇచ్చానని దానిని నెరవేర్చామని సంతోషం వ్యక్తం చేశారు.నాటి ప్రభుత్వంలో దొరవారు పేదలకు ఇండ్లు కడితే కమీషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారించారని,ఆనాడు ఏడాదికి లక్ష ఇండ్లు కట్టినా పదేళ్లలో పదిలక్షల ఇండ్లు పేదలకు వచ్చేవని అన్నారు.కానీ పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తొలివిడతగా 4లక్షల 50వేల ఇండ్ల నిర్మాణానికి సంకల్పించిందన్నారు.మరో మూడు విడతల్లో కూడా ఇండ్లు మంజూరు చేస్తామని,ఇందులో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలో ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.స్థానిక ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే గణేష్ లు ప్రస్థావించిన అంశాలమేరకు వాజ్‌పేయి కాలనీలో మొండిగోడలతో ఉండిపోయిన ఇండ్లను పూర్తిచేసి లబ్దిదారులకు ఇచ్చేలా మంత్రి సభా ముఖంగా అధికారులను ఆదేశించారు.అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మతులు చేసి నెల రోజులలోగా పేదలకు కానుకగా అందిస్తామని మంత్రి వెల్లడించారు.కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పేదలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా తాత ముత్తాతల నుంచి నివసిస్తున్నవారి భూములను ఫ్రీహోల్డ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున తగిన సాయాన్ని అందిస్తామని, ఇందుకోసం ఎంపి రాజేందర్ కేంద్ర ప్రభుత్వం నుండి తగిన ఆదేశాలు తేవాలని మంత్రి పొంగులేటి సూచించారు .కంటోన్మెంట్ ప్రాంతంలో సౌకర్యాలతో కూడిన శ్మశానవాటికను నిర్మిస్తామని ఈ విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతుల సాధించాలని కూడా ఎంపి ఈటెల ను కోరారు.కంటోన్మెంట్ నియోజకవర్గానికి గతంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. పేదల ఇండ్ల గృహప్రవేశాలలో పాల్గొంటున్నందుకు తన జన్మధన్యమైందని మంత్రి అన్నారు. అనంతరం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిలు అనిల్ కుమార్ యాదవ్,ఈటల రాజేందర్,కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద,ఎమ్మెల్యేలు నారాయణ,శ్రీగణేష్,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్,హౌసింగ్ పిడి గౌతమ్,కలెక్టర్ హరి చందన తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా వేమూరి శంకర్ గౌడ్


**- శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమారు పూల గుచ్చము ఇచ్చి శాలువతొ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జన సేన నాయకులు, మండలి దయాకర్, మోకా నాని, కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, కాకుమాను లక్ష్మణరావు, గద్దం కిషోర్, నాగరాజు, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నార్సింగి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ లో వరదలో చిక్కుకున్న నలుగురు వ్యక్తులు

**వరదలో చిక్కుకున్న నలుగురిని కాపాడిన హైడ్రా బృందం**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద రావడంతో గండి పేట జలాశయం పూర్తిగా నిండిపోయింది. దీంతో జలమండలి అధికారులు గండి పేట జలాశయం గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. పెద్ద ఎత్తున వరద నీరు అంత ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు పై చేరింది. రోడ్డు పై వెళ్లరాదని భారి గేట్లు పెట్టిన దాన్ని పట్టించుకోకుండా ఆటో ట్రాలీ లోడ్ తో దాటేందుకు నలుగురు వ్యక్తులు కొంత దూరం వెళ్లేసరికి వరద ఎక్కువ కావడంతో ఆటో ట్రాలీ మధ్యలో ఆగిపోయింది. అక్కడ ఉన్న పోలీసులు హైడ్రా బృందానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ఆటో ట్రాలీలో ఉన్న నలుగురు సురక్షితంగా హైడ్రా డిఆర్ఎప్ బృందం నలుగురిని కాపాడి బయటకి తీసుకువచ్చింది. ఆటోట్రాలికి తాడు కట్టి డిఆర్ఎఫ్ వెహికల్ తో బయటకు లాగారు.



# జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ ఉద్యమాలు

**విజయవంతంగా ముగిసిన టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు**

**జర్నలిస్టుల సమస్యలపై చర్చలు**

**భవిష్యత్ కార్యచరణపై పలు తీర్మానాలకు సభ ఆమోదం**

**రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య పర్యవేక్షణలో నూతన కమిటీ ఎన్నిక**

**45 మందితో జిల్లా నూతన కమిటీ**

**జిల్లా అధ్యక్షులుగా శేరిబాయి గణేష్, జిల్లా కార్యదర్శిగా మైల సైదులు కోశాధికారిగా సీనియర్ జర్నలిస్టు వడ్ల శ్రీనివాస్‌చారి ఏకగ్రీవ ఎన్నికలి**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహా సభలో భవిష్యత్ కార్యచరణపై పలు తీర్మానాలు చేశామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రంగారెడ్డి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై పెట్టిన బాధ్యతను నిబంధతతో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు శుభం గార్డెన్‌లో జరిగినా ఈ మహాసభలో జర్నలిస్టు ప్రతినిధులు సుమారు 500 మంది హాజరయ్యారు. ఈ మహాసభ వేదికగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, పలు తీర్మానాలు చేశారు. 'ప్రధానంగా ఆరోగ్య సేవలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న అవకాశాలను జర్నలిస్టులకు కూడా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలి. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలో ప్రత్యేక కోటా కేటాయించాలి. ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలి. జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి.' అని పలు అంశాలపై తీర్మానాలు చేశారు.

**జిల్లా నూతన కమిటీ :**

ఈ మహాసభలో 45 మందితో నూతనంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్‌గా సీనియర్ జర్నలిస్టు మోహన్‌రెడ్డి వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్, జిల్లా కార్యదర్శి మైల సైదులు, జిల్లా కోశాధికారి వడ్ల శ్రీనివాసచారి.

**ఉపాధ్యక్షులు:**

జిల్లా ఉపాధ్యక్షులు సిర్సవాడ చంద్రశేఖర్, కలాల్ సుదర్శన్ గౌడ్, నోముల శ్రీశైలం, మణికుమార్, వేణుగోపాల్, రాందాస్, రాజు, శ్రీనివాస్.

**సహాయ కార్యదర్శులు :**

జిల్లా సహాయ కార్యదర్శి చిలువేరు సురేష్, వెంకటేష్, రాఘవేందర్‌గౌడ్, మన్సూర్ అలీఖాన్, ప్రభాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ.

**రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు :**


చిలువేరు సురేష్, ఖాజాపాషా, శ్రీనివాస్, అనంద్, అంజనేయులు, రఘుపతి, ఆశోక్‌గౌడ్, రమేష్. జాతీయ కౌన్సిల్ సభ్యులుదేవేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఐటీ క్యాంపస్ ను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం మల్లెపల్లి ఐటిఐ క్యాంపస్ లో 65 ఏ టి సి లను ఇనాగ్రేట్ చేయడం మల్లెపల్లి ఏటీసీని కూడా ప్రారంభించినందుకు పేద విద్యార్థులకు మరి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల మైనార్టీ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కొత్త రకమైన ప్రపంచ స్థాయికి లోకల్ డిమాండ్ ను బట్టి కోర్సులను ప్రారంభించినందుకు హైదరాబాద్ జిల్లా టీజీవో ఎం బి కృష్ణ యాదవ్ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంగారెడ్డి జిల్లా ఎంఆర్పీఎస్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన వెలిమెల ప్రమోద్ మాదిగ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** .పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, చేపట్టిన అన్నీ కార్యక్రమాలు విజయవంతం కావడం లో కీలక భూమిక వహించిన వెలిమెల ప్రమోద్ గారి సేవలను గుర్తించి నేడు ఎంఆర్పీఎస్ రాష్ట్ర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగినది. ఇట్టి నియామక పత్రాన్ని అంబేద్కర్ భవన్ లో అందజేయడం జరిగినది. ఈ సందర్భం గా ప్రమోద్ మాట్లాడుతూ... ఇంత గొప్ప భాద్యతను అప్పజెప్పిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి మరియు జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు, నా పై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎల్లవేళలా బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు. ఇక ముందు చేపట్టే ఎటువంటి కార్యక్రమన్నాయిన విజయవంతం చేయడం లో నేను ముందుఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో రామరపు శ్రీనివాస్ మాదిగ ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపద్యక్షులు సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి వీఎస్ రాజు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి. మైసగల్లా బుచేంద్ర మాదిగ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో 151వ వారం అన్నదాన కార్యక్రమం

### - పేదల ఆకలి తీర్చే అన్నం వితరణ కార్యక్రమం
### హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** హెూప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ ఆద్వర్యంలో హుడాకాలనీలోని హెూప్ఫౌండేషన్ కార్యాలయం వద్ద ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారంతో 151 వారానికి చేరుకుంది. ఈ సంధర్భంగా సుమారు 2500 మంది పేదప్రజలు పాల్గొని అన్నసమారాధన గావించారు. ప్రతి శనివారం ఇక్కడికి వచ్చి కడుపునిండ భోజనం చేస్తున్నామని పలువురు పేద ప్రజలు తెలిపారు. రోజంతా కష్టపడితేగాని పూటగడవదు, కాని ప్రతి వారం ఇక్కడ మాత్రం ఉచితంగా భోజనం లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈజీఎస్టిని తగ్గించారు

### వాహనాల ధరలు తగ్గడం వల్ల సామాన్య ప్రజలు కూడా కొత్త వాహనాలను కొనుగోలు చేసే అవకాశం ఉంది
### మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నులు తగ్గించిన సందర్భంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కూకట్ పల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి కూకట్ పల్లి 'వై' జంక్షన్ వద్ద ఉన్న పలు వ్యాపార సంస్థల మోటార్ వెహికల్స్ షోరూమ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డీలర్స్, కస్టమర్స్ తో మాట్లాడి జీఎస్టీ తగ్గుదల వల్ల కలిగే లాభాల గురించి అడిగి తెలుసుకుని, తగిన వివరాలు వారికి క్లుప్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వ్యాపార వర్గాలకు, వినియోగదారులకు సమానంగా లాభదాయకమవుతుందని అన్నారు. వాహనాల ధరలు తగ్గడం వల్ల సాధారణ కుటుంబాలు కూడా సులభంగా కొత్త వాహనాలను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ఎంపీ కి డీలర్స్, కస్టమర్స్ ను పరిచయం చేశారు. అనంతరం ఈటల రాజేందర్ కూకట్ పల్లీ బీజేపీ నాయకులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, నియోజకవర్గ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దరరా ఉత్సవాలకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు సమకూర్చుతాం

### -తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ పండుగను జరుపుకోవాలి
### - ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను సమకృస్తామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా నిర్వహించే బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఈసారి కూడా అంబిర్ చెరువు కట్ట మీద ఘనంగా నిర్వహించే విషయమై ఉత్సవాలు నిర్వహించే ప్రాంగణా స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లను అందిస్తామని అన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలియచేసారు. అలాగే చెరువులో అక్కడక్కడ ఉన్న గుర్రపు డెక్కను కూడా ఎంటమాలజి సిబ్బందితో తొలగిస్తామని అన్నారు. మనంనుందరం కలిసి ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కె. నరసింహులు, సిద్దయ్య, రాంచందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

### - టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** దుర్గామాత అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం,కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో శివధల్ యువసేన ప్రతినిధి కైత సిరి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి మండపాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు బండి రమేష్, శివ చౌదరికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్న సమారాధ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ లోక శాంతి కోసం దేవీ నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మవారిని కొలుస్తారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, గోపి, ప్రతాప్ రెడ్డి, శివారెడ్డి, కోటిరెడ్డి , రాకేష్ దత్తాత్రేయ, వినయ్, జయ, తదితరులు పాల్గొన్నారు.



# అపర్ణ కన్స్ట్రక్షన్ వారు నిర్మించిన ప్రహరీ గోడలు పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లోని ప్రభుపాద లే ఔట్ కాలనీ లో గల వరద నీటి కాల్వ కు అడ్డుగా అపర్ణ కన్స్ట్రక్షన్ వారు గోడ కట్టడం వలన వరద నీరు ప్రవాహం సరిగ్గా వెళ్లక కాలనీలు ముంపు కు గురువతున్నాయి. శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించి నాల ప్రవాహానికి అడ్డుగా ఉన్న గోడ తొలగింపు పనులను పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, వర్షం పడిన ప్రతి సారి కాలనీ ముంపుకు గురి అవుతుంది అని,అపర్ణ కన్స్ట్రక్షన్ వారు గోడ కట్టడం వలన వరద నీరు ప్రవాహం సరిగ్గా వెళ్లక కాలనీలు ముంపు కు గురువతున్నాయి. వారు చేసిన నిర్వాహకం వలన వరద నీరు బయటకి వెళ్ళకుండ అడ్డుగా గోడ కట్టడం వలన వరద నీరు వెనక్కివచ్చి కాలనీలు ముంపు కు గురి అవుతున్నాయి అని, అపర్ణ వాళ్ళు ఎక్కడ ఉంటే అక్కడ చుట్టపక్కల కాలనీ వాళ్లకు ఇబ్బందులు తప్పట్లేదు అని, వారి అవసరాల కనుగుణంగా నాల ను తిప్పడం జరిగినది అని, నాల ను తిప్పడం వలన గోడ అడ్డుగా కట్టడం వలన తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని, కాలనీ ల వాసుల అరణ్య రోదన వారికి వినిపించట్లేదు అని, ఎన్ని సార్లు విన్నవించుకున్న నిమ్మకు నిరేతిన్నట్టు వ్యవహరిస్తున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అపర్ణ వాళ్ళు మసీదు బండ, గోపన్ పల్లి, గంగారం లో కూడా నాళాల ను మళ్లించి వారి స్వలాభం కోసం నిర్మాణాలు చేపట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని, కాలనీ వాసులు వర్షం వస్తే 8 ఫీట్ల లోతులో ముంపుకు గురి అవుతూ ఇబ్బందులు పడుతున్నారు అని ,నాల పై ఆక్రమణలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని, నిర్దాక్షిణ్యంగా ఆక్రమణలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ,ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పై పలు సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగినది. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



# బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా బతకమ్మ సంబరాలు

**మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మకు పూజలు చేసిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**

**సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు బతకమ్మ పండుగ**

**-బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**









**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు బతకమ్మ పండుగ అని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాలలో బతుకమ్మకు మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. బతుకమ్మ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై బతకము ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతకమ్మ పండగ అనేది తెలంగాణ రాష్ట్రానికే ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న పండగ అన్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి బతకమ్మ పండగను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర పండగ ప్రకటించింది అన్నారు. బతకమ్మ పండగ అంటేనే మహిళల పండగ అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో మహిళలు పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి పూజలు చేయడం జరుగుతుందని అన్నారు. బతుకమ్మకు పూజించడం వల్ల తమ కుటుంబాలు ఎంతో సుఖసంతోషాలతో ఉంటాయని ప్రతి ఒక్కరు భావిస్తారన్నారు. బతుకమ్మ ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, అవుట్సోర్సింగ్ సిబ్బంది, ఆర్పీలు, ఎస్ఎచ్జి సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు అధ్యాపకులు**





**చేవెళ్ల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల, వివేకానంద జూనియర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల, వివేకనంద డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆడుతూ బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు పూలతో బతుకమ్మను పేర్చి కళాశాల ఆవరణలో పెట్టి బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడుతూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ శేఖర్, జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలను మనం ఎప్పటికీ మరువద్దని సూచించారు. బతుకమ్మ సంబరాలు ఎంగిలి పూలతో ప్రారంభమైన సద్దుల బతు కమ్మతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల సమీపంలో బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్, ఓల్డ్ లింగంపల్లి విలేజ్ లలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, భాస్కర్ రెడ్డి, అఖిల్, వినయ్, రేవంత్ రాజ్ ముదిరాజ్, భరత్ గౌడ్, కిరణ్ యాదవ్, రేవంత్, సాయి గౌడ్ హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎంపీటీసీల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

## - 25 సర్పంచులు 10 ఎంపీటీసీలు 1 జడ్పీటిసి స్థానాలకు రిజర్వేషన్ ఖరారు

**చేవెళ్ల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. మండలంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు మండలాల వారీగా గ్రామాలకు రిజర్వేషన్ షెడ్యూల్డ్ విడుదల చేసిన నేపథ్యంలో శనివారం చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకుల సమక్షంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలకు ఆయా గ్రామాల్లో "మహిళ" "జనరల్" అభ్యర్థులకు లాటరీ విధానం ద్వారా రిజర్వేషన్ ఖరారయ్యాయి. చేవెళ్ల జనాభా 35,437 మంది ఓటర్లు ఉన్నారని మొత్తం 25 సర్పంచ్ ల స్థానాలకు గాను 6 ఎస్సి, 11బిసి, 8 జనరల్ కు కేటాయించారు. ఎస్సి క్యాటగిరి కి వస్తే అల్లవాడ, కుమ్మెర, ఖానాపూర్ గ్రామాలు ఎస్ సి మహిళా రిజర్వేషన్ కాగా న్యాలట, అంతారం, నాంచేరి, గ్రామాలు ఎస్ సి జనరల్ కు కేటాయించారు. బీసి రిజర్వేషన్ విషయానికొస్తే 11గ్రామాలు కాగా హస్తేపూర్, ఆలూరు, బస్తేపూర్, దేవరంపల్లి, ఎన్కేపల్లి మహిళాలకు కేటాయించగా గొల్లపల్లి, కమ్మెట, ముడిమ్యాల, చన్వెల్లి, గుండాల, తంగడపల్లి బిసి జనరల్ రిజర్వేషన్ కేటాయించారు. మిగతా 8 జనరల్ రిజర్వేషన్ స్థానాల విషయానికి వస్తే గొల్లగూడ, మిర్జాగూడ, రావులపల్లి, రేగడి ఘనాపూర్ గ్రామాలు మహిళకు తల్లారం, ఈర్లపల్లి, కౌకుంట్ల, సింగప్పగూడ, గ్రామాలు జనరల్ రిజర్వేషన్ కేటాయించారు. 10 ఎంపీటీసీ స్థానాలకుగాను న్యాలట గ్రామం ఎస్సి మహిళకు కేటాయించగా ముడిమ్యాల గ్రామం ఎస్సి జనరల్ కు కేటాయించారు. ఖానాపూర్, తంగేడపల్లి బీసీ జనరల్ రిజర్వేషన్ కాగా, చన్వల్లి ఎన్కేపల్లి బీసీ మహిళకు కేటాయించారు. ఆలూరు 1,ఆలూరు 2 గ్రామం జెనరల్ కాగా, గుండాల, అంతారం జనరల్ మహిళకు కేటాయించారు. చేవెళ్ల జెడ్పీటిసి స్థానం ఎస్సి జనరల్ కు రిజర్వేషన్ కేటాయించారు. అయితే అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి గెజిట్ నోట్ రావలసి ఉంది.

# ఘనంగా దేవి నవరాత్రులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గమ్మ అమ్మవారి విగ్రహమును లిబి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, అంజయ్య ,రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మధు, నరసింహారెడ్డి, నరసింహారెడ్డి, భరత్, వినయ్, వంశీ, అశోక్ మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

# రాచకొండ మహిళా సిబ్బందికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన సిపి

### రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు పాల్గొన్న మహిళా పోలీస్ సిబ్బంది





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు హస్తినాపురం పరిధిలోని జి. ఎస్. ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాలు సందర్భంగా పోలీసు మహిళా సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్ బాబు, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎస్ఓటి. డిసిపి రమణారెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, డీసీపీలు ట్రాఫిక్ మనోహర్, శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రథోత్సవం

**చేవెళ్ల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం రాత్రి స్వామివారి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. తోలత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోవింద గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణ మారుమోగింది.



# మణికొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్

### తెలంగాణ సాంస్కృతికి బతకమ్మ ప్రతీక- మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతికి బతకమ్మ ప్రతీక అని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్లో బతుకమ్మ సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ పాల్గొని బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంటేనే ప్రత్యేకంగా గుర్తుకు వచ్చేది బతకమ్మ పండగ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మ పండుగకు ప్రత్యేకత గుర్తింపు ఇచ్చి రాష్ట్ర పండుగ ప్రకటించింది అన్నారు. బతుకమ్మను మహిళలు అనేక రకాల పూలతో పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పండగ వల్ల ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్, డిఈ శివ సాయి, సంజయ్, సీనియర్ అసిస్టెంట్ రాధా కుమారి, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

### - ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వర్ధంతి సందర్భంగా శనివారం ఎల్బీనగర్ లో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత ఆధ్వర్యం లో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం తెలంగాణ సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. తెలంగాణలో సామాజిక తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో ఆయన పోరాటం దీరోదాత్రమైనదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వారు చెతెలిపారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ నేటి బడుగులు అభివృద్ధి దిశగా పయనించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి. చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ మాట్లాడుతూ ఆరోజు బీసీల కోసం బాపూజీ రాజీలేని పోరాటం చేశాడని అన్నారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలు తమ వాటా, అభివృద్ధి, ఆత్మ గౌరవం కోసం ఉద్యమించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో విశారదన్ మహరాజ్, బీసీ కులాల సమన్వయ వేదిక నాయకులు పెద్ది జగదీష్, వేముల రాము, తడక యాదగిరి, పులగం రాములు, ఎర్ర మాద వెంకన్న, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కార్యవర్గ సభ్యులు చామకూర రాజు, కెవి గౌడ్, దుర్గయ్య గౌడ్ ఉపేంద్ర యాదవ్, లింగేష్ యాదవ్, కొండల్ గౌడ్, గోరా శ్యాంసుందర్, ఎంఎస్ గౌడ్, విజయ్ కుమార్ నేత, తదితరులు పాల్గొన్నారు.



# నీటిలో మునిగిన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం

- నిండుకుండలా ప్రవహిస్తున్న కాగ్న నది
- ఇండ్లలోకి చేరిన వరద నీరు
- భారీగా పంట నష్టం ఎటు చూసినా వరద నీరు





**బషీరాబాద్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తున్న జీవన్గి కాగ్న నది వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం, కళ్యాణ మండపం, పూర్తిగా నీటిలో మునిగిపోయింది ఈ వర్షాకాలంలో ఈ విధంగా ప్రవహించడం రెండవసారిగా భారీగా కురిసిన వర్షం వరద నీరు నిండుకుండల కాగ్నప్రవహిస్తుంది, నవాంధ్గి కాగ్న నది ఉధృతంగా ప్రవహిస్తున్నది ఒడ్డున ఉన్న శివలింగాన్ని వరద నీరు తాకడం జరిగింది,

**ఇండ్లలోకి వరద నీరు**

జీవన్గి కాగ్న నది ఒడ్డున ఉన్న ఇండ్లలో మొత్తం నీరు చేరడంతో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ నాని పోవడంతో బయటకు తీయలేని పరిస్థితి ఆ ప్రాంతంలో మొత్తం భారీగా వరద రావడంతో ఏమి చేయలేని పరిస్థితిలో భయంతో ఉన్నారు, ఊరేడమ్మగుడి, సెంటర్ గవర్నమెంట్ ఆఫీస్, ఎస్సీ కాలనీ స్మశాన వాటిక, ఈ ప్రాంతం మొత్తం వరద నీరు రావడంతో బయటికి వెళ్లడానికి కూడా భయంతో ఇండ్లలోనే ఉంటున్నారు, ఇండ్లలోకి



వరద నీరు చేరిన కాలనీవాసులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**భారీగా పంట నష్టం**

బషీరాబాద్ మండలంలో భారీ వర్షానికి పత్తి కంది మినుము మొక్కజొన్న పంటల్లో వరద నీరు చేరడంతో పంట పాడైపోవడం జరిగింది. దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. చేతికొచ్చిన పంట పూర్తిగా దెబ్బతిని పోవడం జరిగింది పత్తి పంటకు ఒక ఎకరాకు సుమారు 30వేల పైన పెట్టుబడి పెట్టిన పంట మొత్తం దెబ్బతినిపోయింది ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం వెంటనే పంట నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# లారీ డ్రైవర్ను రక్షించబోయి నీటిలో చిక్కుకున్న పోలీసులు

- ఈత రావడంతోనే ప్రాణాలతో బయటపడ్డాం ఏఎస్ఐ పవన్ !
- ఎన్ డి ఆర్ ఎఫ్ బలగాల సహాయంతో డ్రైవర్ను రక్షించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్సై వినోద్





**తాండూరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం ఓగిపూర్, సాగర్ సిమెంట్ కర్మాగారం సమీపంలో గల వాగులోకి కర్ణాటక రాష్ట్రం జెట్టూర్ నది ఉదృతంగా ప్రవహించడంతో (బ్యాక్ వాటర్) అధికంగా పెరిగి ఓగిపూర్ వాగు ఉప్పొంగింది. తాండూర్ వైపుకు వస్తున్న ఓ నాపరాతి లారీ వాగులో ఇరుక్కుపోయింది. అప్రమత్తమైన నా లారీ డ్రైవర్ సహాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న కరణ్ కోట్ పోలీసులు డ్రైవర్ ను రక్షించ బోయిన పోలీసులకు చేదు అనుభవం ఎదురైంది. కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్సై పవన్ కుమార్, జెమెందేర్ నరేష్,కానిస్టేబుల్ సంతోష్ లు పోలీస్ వాహనంలో వెళ్లి నీటి ప్రవాహంలో చిక్కుకున్నారు. పోలీస్ వాహ నం మొరాయించడంతో తేరుకున్న పోలీసులు వాహనాన్ని వదిలేసి నీటిలో ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. తదుపరి పోలీస్ ఉన్నత అధికారులకు అత్యవసర మైన సమాచారం ఇవ్వడంతో అప్రమత్త మైన పోలీసుల అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టేందుకు మహబూబాబాద్ నగర్ జిల్లా నుంచి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందంను రప్పించి లారీ డ్రైవర్, మరో వ్యక్తిని కాపాడినట్లు కరణ్ కోట్ ఎస్సై వినోద్ చెప్పారు. ఘటన స్థలానికి చేరుకున్న తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, సిఐ నాగేష్, ఎస్సై వినోదు ఘటన స్థలాన్ని పరిశీలించి నీటి ఉధృతి తగ్గినంతవరకు ప్రజలు నాప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసి అక్కడ భారీకేట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నతమవుతున్న అధికారులు

**యాలాల్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** రాష్ట్ర జిల్లా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నతమవుతున్నారు అందులో భాగంగానే శనివారం యాలాల మండల పరిధిలోని రైతు వేదిక లో ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో పుష్పలీల మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు 17 మండలాల నుంచి వచ్చిన వారికి ఈ కార్యక్రమం నిర్వహణ చేపట్టడం జరిగిందని తెలిపారు ఇందులో పిఓసు 39 మంది ఏపీ ఓ ఎస్ లు మరియు ఆర్వోస్ 39 మంది ఏఆర్ఓస్ 39 మందిలకు శిక్షణ ఇచ్చి నియామక పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు 382 మంది ఈ శిక్షణ కార్యక్రమానికి రావాల్సి ఉండగా వివిధ కారణాల రీత్యా వేరు వేరుప్రాంతాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదయ్య శిక్షణ నిర్వాహకులు పాల్గొన్నారు



# మహిళా రిజర్వేషన్ డ్రా ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొన్న మంచిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ రిజర్వేషన్ రిజర్వేషన్ డ్రా ప్రక్రియ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో కలిసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కలసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ లో 81 మందికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ





**మోమిన్ పేట్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి )**ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలితంగా పేదలకు సొంత ఇంటి కల నెరవేరుతోంది. ఈ క్రమంలో మోమిన్ పేట్ మండల కేంద్రంలో 81 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ శనివారం పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం. శంకర్ యాదవ్, స్పెషల్ ఆఫీసర్ యాదగిరి, స్థానిక కాంగ్రెస్ నాయకులు సురేందర్, సిరాజుద్దీన్, సుభాష్ గౌడ్, ఏజాజ్ పటేల్, సోమారపు రవి, ఏ. రాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి గృహరహితుడికి ఇల్లు కల్పించడం ద్వారా పేదల కలలు నిజమవుతున్నాయని అన్నారు. ప్రజల ప్రగతికై ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అభినందనీయమని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఇల్లు అనేది జీవితంలో పెద్ద ఆస్తి. అలాంటి సొంత గృహాలను అందించడం ద్వారా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇది పేదల కల నెరవేర్చిన ఘనతగా నిలుస్తుంది" అని ప్రభుత్వాన్ని ప్రశంసించారు.



## గుట్కాపాన్ మసాలా అమ్ముతున్న కిరాణా షాప్ యజమాని పై కేసు నమోదు



**దోమ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలో గుట్కా మరియు పాన్ మసాలా అమ్ముతున్నారని సమాచారం రాగా దోమ ఎస్సై వసంత్ జాదవ్ పక్క సమాచారంతో తన సిబ్బందితో దోమ గ్రామంలోని శ్రీ వీరభద్ర కిరాణం షాపు నందు తనిఖీ చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రజల ప్రాణాలకు హాని కలిగించే గుట్కా మరియు పొగాకు ఇతర పాన్ మసాలాలు దొరకటం జరిగింది. ఇట్టి వాటిని స్వాదినం చేసుకొని కిరాణం షాపు యజమాని పై కేసు నమోదు చేయడం జరిగింది. యువత గుట్కా పాన్ మసాలాలు తిని ఆరోగ్యం పాడు చేసుకోవద్దు అని ఎస్సై వసంత్ చెప్పటం జరిగింది.

## ఎన్నికల విధులు నిర్వహణ కు శిక్షణ



**పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం నస్కల్ గ్రామంలోని రైతు వేదికలో శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికలు అలాగే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిమిత్తము ఎన్నికల ప్రొసీడింగ్ అధికారులకు ఎన్నికల విధులు నిర్వహించుటకు మండల విద్యాధికారి గోపాల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఏ కరీం ఆద్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు అలాగే ఎంపీటీసీ ఎన్నికలకు ప్రొసెండింగ్ అధికారులు హాజరు అయినారు.

## జొన్న పంట దిగుబడి అంచనా

### మండల గణాంకాల అధికారి సందీప్ రెడ్డి



**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని అడవి వెంకటాపూర్ గ్రామానికి చెందిన బాధ్యా నాయక్ పొలంలో జొన్న పంట కోతకు రావడంతో జొన్న పంట కోత ప్రయోగం సర్వేనెంబర్ 104/7 లో 5 మీటర్ల పొడవు,5 మీటర్ల వెడల్పులో జొన్న పంటను టేపు కొలత వేసి కొయ్యడం జరిగింది. ఈ సందర్భంగా 5 బై 5 లో కోసిన జొన్న పంట 8. 856 కేజీల దిగుబడి రావడం జరిగింది. ఈ అంచనా ప్రకారం ఒక ఎకరంలో 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఇన్చార్జి గణాంకాల అధికారి పి. సందీప్ రెడ్డి,కేంద్ర గణాంకాల అధికారి ఆర్. ప్రభాకర్ రావు మరియు చౌడాపూర్ మండల ఏ ఈ ఓ విశ్వనాధ్ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# అందుబాటులోకి వచ్చిన ఏటీసీ సెంటర్

### -అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి ఎమ్మెల్యే బీఎంఆర్



**తాండూరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి: –** విద్యార్థులకు మంచి భవిష్యత్ ను అందించే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కల్గిన ఏటీసీ సెంటర్ లో ప్రవేశం పొందిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ను ఇస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు తాండూర్ పట్టణ శివారులో నూతనంగా నిర్మించిన ఏటీసీ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది చదువు కున్న వారు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులు చదవలేక నిరుద్యోగులుగా మారుతున్న ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా రాష్ట్రప్రభుత్వం అదునాతన టెక్నాలజీ తో రూపొందించబడిన ఏటీసీ సెంటర్ లో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఒకప్పటి ఐటీఐలు కావని విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని గుర్తించి అత్యంత నాణ్యతను అందించే వేదికలుగా ఏటీసీ కేంద్రాలు కొనసాగుతాయని చెప్పారు. నియోజకవర్గంలోని యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించే దిశగా ఏటీసీ సెంటర్ల ను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం తాండూరులో 172 సీట్లకు గాను పూర్తిగా భర్తీ కావడం సంతోషకరం అని స్థానిక ప్రిన్సిపల్ సాయన్న, విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. గత పాలకులు అభివృద్ధి జపంతో నిరుద్యోగులను గాలికి వదిలేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాయప్ప, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి పొంగు పొరలిన వాగులు

### - భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

### - పంటలన్నీ నేలమట్టం





**మోమిన్ పేట్ సెప్టెంబర్27 (ప్రజా జ్యోతి)** భారీ వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతూ రైతుల భూములలో పంట పొలాలు నేలమట్టం అయ్యాయి రైతులకు అపారమైన నష్టం వాటిలిందని ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు రోడ్లన్నీ భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ కొట్టుకుపోయాయి వికారాబాద్ జిల్లాలో మోమిన్ పెట్ మర్పల్లి లో 83. 3% భారీ వర్షం కురవడంతో రైతులకు అపారమైన నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు భారీ వర్షం కురవడంతో చెట్లు చేమలు కొట్టుకొని పోయాయని వాగులు వరదలు రావడంతో ప్రజలకు నానా ఇబ్బందులకు గురి అయ్యారు రాత్రిపూట వర్షం కురవడంతో రోడ్లు పై ఉన్న గుంతలను వర్షపు నీటితో నిండడం వలన వాహన దారు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు వాగులు అధికంగా పొంగడం వలన ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారూ , అధిక వర్షం కురవడం తో పంట చేలు నీట మునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని ప్రజలు కోరారు భారీ




వర్షానికి దుర్గం చెరువు లో అలుగు పొంగి పోల్డంతో రోడ్లు కొట్టుకు పోయాయి ది అనిఅన్నారు గ్రామ పెద్దలు జెసిబి సహాయంతో వాగును వెడల్పు చేశారు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూశారు పరం పోగు భూమిని స్వాధీనం చేసుకున్న పట్లోళ్ల చంద్రశేఖర్ ఆయన పొలానికి గేటు వేయడం వల్ల వాగు రోడ్డుపైకి రావడం జరిగిందని ఆయన పొలం వద్దకు రాగానే జెసిబి ని నిలిపివేశాడు అనిగ్రామస్తులు చెప్పడం జరిగింది దీనిపైన అధికారులు ఆయన పైన చర్య తీసుకోవాలని విలేజ్ సెక్రటరీ అనిత సత్యనారాయణ గౌడ్ ఎస్ఎస్సి అధ్యక్షుడు కృష్ణ పదో వార్డ్ మెంబర్ మోహన్ గ్రామస్తులు నిలబడి జేసీతో తి పించడం జరిగింది అని గ్రామస్తులు చెప్పారు

# జిల్లాలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి

### - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిధిలోని ఎన్నికల రిజర్వేషన్స్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 జడ్పీటీసీ స్థానాలు, 20 మండల పరిషత్ అధ్యక్షులు, అలాగే ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సర్పంచ్ పదవుల రిజర్వేషన్స్ పూర్తి చేయబడి, జిల్లా గెజిట్ కూడా విడుదల చేయబడిందన్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో: అదనపు ఎన్నికల అధికారి సుధీర్, సబ్ కలెక్టర్ తాండూర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి. డీపీవో జయసుధ, డీఆర్డిఏ పీడీ శ్రీనివాస్, వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర, హాజరై రిజర్వేషన్ ప్రక్రియను సమీక్షించారు. ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా ముగిసినదని, సంబంధిత రిజర్వేషన్ రిపోర్టులు డైరెక్టర్, పంచాయతీ రాజ్ కి సమర్పించబడతాయని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తెలిపారు.



# 50 పశువులు మృతి

## - ఎస్ డిఆర్ఎఫ్ బృందం సహాయక చర్యలు



**బషీరాబాద్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** కాగ్న నది ఒడ్డున ఉన్న పశువుల షెడ్డు లో సుమారు50 పశువులు మృతి చెందడం జరిగింది ఇట్టి సంఘటన గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కర్ణాటక సరిహద్దున బ్రిడ్జి కం బ్యారేజ్ పక్కన జేట్టుర్, తెలంగాణ ప్రాంతం జీవన్గి సరిహద్దు నందు పశువుల షెడ్డు మహబూబ్నగర్ జిల్లా మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి కి చెందిన సుమారు 130 పశువులు ఉండేవి రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఎగువ నుండి వచ్చిన వరదతో కాగ్న పక్కనే ఉన్న పశువుల షెడ్డు ముంచెత్తిన వరద ఏడు ఫీట్లు ఎత్తులో వరద ప్రవహించడం జరిగింది షెడ్డులో ఉన్న పశువులు కట్టేసిన పశువులు సుమారు 50 మరణించాయని మిగతా పశువులు బ్రిడ్జి పైన అక్కడక్కడ నిలిచి ఉన్నాయని స్థానికులు తెలిపారు.

**ఎస్ డిఆర్ఎఫ్ ఫైర్ డిపార్ట్మెంట్ సాయక చర్యలు**

కర్ణాటక సరిహద్దు తెలంగాణ సరిహద్దు మధ్య ఉన్న బ్రిడ్జి కం బ్యారేజ్ పక్కన 130 పశువులు షెడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. రెండు మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో భారీ వరద నీరు రావడంతో షెడ్డు మొత్తం మునిగిపోవడం పశువుల షెడ్డులో ఇరుక్కుపోవడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న ఫైర్ డిపార్ట్మెంట్ బృందం కర్ణాటక రాష్ట్రం, వాళ్లు చిన్న బోటు వేసుకొని పశువుల సెడ్డుకు చేరుకొని కటేసినటువంటి సుమారు 30 పశువులను ఎస్డిఆర్ఎఫ్ బృందం వారు రక్షించి వదిలిపెట్టడం జరిగింది ,తెలంగాణ ప్రాంతం ఎస్. డి. ఎఫ్. ఆర్ బృందం వారు వెళ్లి వారు కూడా కొన్ని పశువులను కట్టిన తాళ్ళను విడిచి పశువులను రక్షించడం జరిగింది, కాగ్న వరద నీరు భారీగా ఉన్నా కూడా ఎస్ డిఆర్ఎఫ్ బృందం, కర్ణాటక రాష్ట్రం ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది,ధైర్య సాహసాలతో వెళ్లి కొన్ని పశువులను రక్షించినందుకు ఆ గ్రామ ప్రాంత వాసులు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డి. ఎస్. పి బాలకృష్ణారెడ్డి,సీఐ నగేష్, తెలంగాణఎస్డిఆర్ఎఫ్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ పి పూర్ణచందర్ సిబ్బంది, కరణ్ కోట్ ఎస్సై వినోద్ కుమార్ రాథోడ్, బషీరాబాద్ జమేధర్ లోక్య నాయక్, కానిస్టేబుల్ కృష్ణ,రవి, కర్ణాటక ఫైర్ డిపార్ట్మెంట్ షేక్ హసీన్, బసప్ప సిబ్బంది, గంగు ఆర్ ప్రతాపరెడ్డి,జీవన్గి గ్రామస్తులు మాణిక్ రెడ్డి, మునీందర్ రెడ్డి, నాగేశ్వరావు,బసప్ప, బీమప్ప, నాగప్ప, మధు, కల్లప్ప,రాములు, తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షం,పంటలు నష్టం,

- నీలమట్టమైన పత్తి,వరి, కంది పంటలు,
- నష్టపోయిన రైతులను ఆదుకోవాలి,
- వర్షాలు కురిసే పంటలు పాయె,
- పాడైన పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలి.
- పాడైన పంటలను పరిశీలించి ప్రభుత్వం ఆదుకోవాలి,



**ధారూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)**గత రొండు మూడు రోజుల పాటు కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పంటలు నీటిలో మునిగి పాడైపోయిన పంటలు చెరువులు,కుంటలు నీటితో కళ కళలాడుతున్నాయి. వాగులు వంకలు పోంగి పోర్లుతున్నాయి. పంటల్లో నీరు చేరి పూర్తిగ పాడైపోయాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పాడైన పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మండలం పరిధిలోని గట్టెపల్లి,గ్రామంలో మోహన్ రెడ్డి, 2ఎకరాలు. మాల్రెడ్డి. 2 ఎకరాలు ,సంగారెడ్డి, 3ఎకరాల, నర్సింలు 5ఎకరాలు,నరేందర్ 1ఎకరం,ముక్కుందాం 4ఎకరాలు, జగన్ 5ఎకరాలు,రాములు 2ఎకరాలు,నర్సింలు 2ఎకరాలు,నర్సిములు 4ఎకరాలు శేఖర్ 1ఎకరం,దశరత్ రెడ్డి, 4ఎకరాలు,ఆర్,నర్సిములు 1ఎకరం,ఆర్,రవేఎష్. 1ఎకరంబి,బంధ్యయ్య, 1ఎకరం. సి,రాములు ,1ఎకరం. గోరయ్య, 1 ఎకరం. బి,రాములు 1ఎకరం . అనిల్ 1 ఎకరం. సంగయ్య, 1:20,గుంటలు. సాయమ్మ, 1:20,గుంటలు. నర్సిములు 1:20,గుంటలు. ఆనంద్ రావ్, 1:20గుంటలు. చాకలి గోపాల్ 2 ఎకరాలు. ఎస్సీ కార్పొరేషన్ భూమి 17ఎకరాలు మొత్తం. 65 ఎకరలో పత్తి,వరి,కంది పంటలు తదితర పంట లు పాడైపోయాయి. అలాగే వివిధ గ్రామాలలో కూడా భారీ వర్షాలకు చేతికి వచ్చిన పెసర,మినుము, సోయ పంటలు నీటిలో మునిగి చేయ్యి జారి పో యాయని,కనీసం పెట్టుబడులు కాదు,పెట్టిన విత్తనల పైసలు కూడ వచ్చే పరిస్థితి లేదని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. ఇప్పటికి కురుస్తున్న వర్షాలకు కంది పంటలు నిలువుగా పాడై పోవడం,పత్తి పంటలు పూతలు రాలడం,కాయలు ఊడి పోవడం మరి కొంత మంది రైతుల పత్తి పొలాలు వర్షానికి పొలాల్లో పడిపోవడం తో రైతులు లబొ దిబో మంటున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు వచ్చె నమ్మకం లేదని వాపోతున్నారు. రోజుల పాటు ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గట్టే పల్లి తో పాటు పలు గ్రామాలల్లో పంటలు అధికంగా వర్షాలకు పాడై పోయాయి. కనీసం వ్యవసాయ అధికారులు పాడైన పంటలను చూసిన దాఖలాలు లేవని,ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాడైన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పంటలు పాడైపోయాయని రైతులు వాపోతున్నారు.



# వర్షానికి కూలిన ఇల్లు



**ధారూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన టోపు ఆశమ్మ,భర్త బాలయ్య, ఈదులపల్లి బిచ్చప్ప తండ్రి ఆశప్ప, ఇండ్లు శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. సంబంధిత అధికారులు కూలిపోయిన ఇల్లు ను పరిశీలించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీ,పోచయ్య,సీనియర్ నాయకులు కే,చంద్రయ్య,పి,వెంకటయ్య కే. జయేందర్,కే. ప్రవీణ్, డి,వెంకటయ్య,అన్నారు.

# చెట్టినాడు వంతెన నిర్మాణం మా పాలిట శాపంగా మారింది

- సంగెం కలాన్ దళితవాడ ప్రజల ఆందోళన
- అర్ధరాత్రి వేళ పాఠశాలలో తలదాచుకున్న దుస్థితి
- ఈ పాపం ఎవరిదంటు శాపనార్థాలు!



**తాండూరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:** – తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామ శివారులో నిర్మించిన చెట్టినాడు కంపెనీకి వెళ్లే రైల్వే వంతెన నిర్మాణం మా పాలిట శాపంగా మారిందని సంగెం కలాన్ దళితవాడ ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో దశాబ్దాల కాలంగా చూస్తున్నాం మా గ్రామానికి ఇలాంటి వరద ముప్పు ఎన్నడూ కూడ రాలేదని గ్రామానికి చెందిన దళిత యువకుడు (లంబాడి) రమేష్ ఆవేదన వ్యక్తపరిచారు. అర్ధరాత్రి వేళ ఇండ్లలో నిద్రించిన సమయంలో సుమారు 20 కుటుంబాలకు చెందిన ఇండ్లలోకి వరద నీళ్లు చేరడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోవలసి వచ్చిందని చెప్పారు. ఇంటిలో ఉన్న నిత్యవసర సరుకులతో పాటు బట్టలు కూడా నీటిలో తడిసి పోయి ముద్దయిపోయాయని చెప్పారు. దీంతో ఇండ్లు కాలిచేసి స్థానిక పాఠశాలలో తలదాసు కోవాల్సి వస్తుందని స్థానికులు చెబుతున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ వరద ముప్పు రావడం మేము గ్రామంలో కంటికి కొడుకు లేకుండా జీవించాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. కర్ణాటక రాష్ట్రం చెట్టినాడు కు వెళ్లే దారిలో ఉన్న వాగు పై నిర్మించిన రైల్వే వంతెన వెడల్పు తక్కువగా తీసుకోవడం మూలంగా వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించే నీళ్లు వెళ్లలేక( బ్యాక్ వాటర్) ఫ్లోయింగ్ పెరిగి వరద నీళ్లు వెనక్కి నెట్టడంతో గ్రామములోని సుమారు 20 ఇండ్లలోకి వరద నీరు చేరిందని స్థానికులు చెప్పారు. ఇలాగే ఉంటే గ్రామంలో ఎలా బతకాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సొంత లాభం కోసం చెట్టినాడు వంతెన నిర్మాణం చేసిన సమయంలో అడ్డు కోలేదని విమర్శిస్తున్నారు.

# చేసిన కష్టం నీటి పాలు

### -అప్పులు ఎలా తీర్చాలి
### -ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతు మొర



**తాండూరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :** – చేసిన కష్టం అంతా వృధా అయిందని తాండూర్ మండలం గుండ్ల మడుగు తాండకు చెందిన రైతులు రుక్కీ బాయి, మోహన్, సేవ్య నాయక్ , శంకర్ నాయక్, విట్టల్ నాయక్ లు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వస్తున్న వరదనీటి ఉధృతి పెరిగి పంట పొలాల్లోకి నీళ్లు వచ్చాయని చెప్పారు. దీంతో 2 ఎకరాల కంది పంట నీటిలో మునిగి పోయిందని రైతు మోహన్ నాయక్ గుర్తు చేశారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో కంది పంట సాగు చేయడం కోసం సుమారు రూ 1లక్ష 50 వేల రూపాయలు అప్పు చేసామని చెప్పారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ఉద్దాండపూర్ చెరువు నిండి పోవడంతో చెరువులోని నీళ్లు అధికం కావడం కారణంగా ఫ్లోయింగ్ పెరిగి నీళ్లు పొలాల్లోకి వచ్చాయని చెప్పారు. దీంతో సుమారు 10 ఎకరాలకు పైగా కంది పంట నీటిలో మునిగిపోయి చేసిన కష్టమంతా వృధా అయిందని ఆవేదన వ్యక్తపరిచారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పు తీర్చలేక ఏమి చేయాలో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసిన కష్టం వృధా అయిపోయిందని చేసినావు తీర్చడం కోసం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.